


# విలువలు

ముద్దంశెట్టి హనుమంతరావు

రేడియోలో తెలుగు వార్తలు అప్పుడే ముగిశాయి. సుబ్బరాజు రేడియో ఆపేసివచ్చి, వాలు కుర్చీలో చేరబడ్డాడు. జేబులోంచి సిగరెట్ తీసి, వెలిగించి, యింటి కప్పుకేసిచూస్తూ, ఆలోచిస్తున్నాడు.

లయబద్ధమైన బూటుచప్పుడు వినిపించేసరికి, అతని ఆలోచనలు చెదిరిపోయినయ్. వీధి ద్వారం కేసి చూశాడు. ఆశ్చర్యంతో కళ్ళప్పగించి, క్షణం సేపు అలా వుండిపోయాడు.

టెర్లిను ఫేంటూ, స్లాకూ వేసుకున్న ఓ యువకుడు లోపలికి వస్తుండటం గమనించడమే సుబ్బరాజు ఆశ్చర్యానికి కారణం. ఆ వ్యక్తి యెవరో గుర్తుపట్టలేక, తదేకంగా చూస్తున్నాడు.

భుజానికి వేలాడుతోన్న ఏర్ బాగ్ తీసి అక్కడే వున్న ఓ బల్లమీద పెడ్తూ, "ఏమిటి మావయ్యా అట్లా చూస్తున్నావు? గుర్తుపట్టలేదేమిటి? నేనూ... విశ్వపతిని..." నవ్వుతూ అని, సుబ్బరాజుకి అభిముఖంగావున్న కుర్చీలో కూలబడ్డాడు.

సుబ్బరాజు, ఆశ్చర్యం నించి తేరుకున్నాడు. "ఓః నువ్వట్రా! నమ్మలేనంతగా మారిపోయావు. అదీగాక, నిన్ను చూసి చాలా రోజులయ్యిందిగా, చప్పున గుర్తుపట్టలేక పోయాను" అంటూ లోపలికి కేకేశాడు "ఏమేవ్, చూడు యెవరొచ్చారో."

లోపల్నించి జానకి వచ్చింది ఆత్రంగా. ఆమె కూడా విశ్వపతిని గుర్తుపట్టలేక, వింతగా చూసింది.

"ఏమత్తయ్యా, కులాసాయేనా?" అన్నాడు విశ్వపతి నవ్వుతూ.

"నువ్వా విశ్వపతీ! అబ్బ! ఎంతగా మారిపోయావు! ఇప్పుడెక్కడున్నావు? ఏంచేస్తున్నావు?" సన్నగా మందహాసంచేసి, ప్రశ్న పరంపరల్ని కురిపించింది జానకి.

సుబ్బరాజు, ఆసక్తితో వినడానికి సిద్ధమయ్యాడు. విశ్వపతి నిండుగా ఓ నవ్వు నవ్వేడు.

"అదృష్టం కలిసొస్తే, అనుకోనివి యెన్నో జరుగుతాయత్తయ్యా! వూహించని సంఘటనలు అనేకం దొర్లుతాయి. ఇది నా విషయంలో అక్షరాలా జరిగింది. నేనెందుకూ పనికిరానని, జులాయిగా తిరుగుతూ, నా బ్రతుకును నేనే చేతులారా నాశనం చేసుకుంటున్నానని అప్పట్లో అందరూ అనేవారు. ఏం మావయ్యా, నువ్వు యెన్నోసార్లు యీ మాటలే అన్నావు, జ్ఞాపకం వుందా? అప్పుడప్పుడు నన్ను చీదరించుకునే వాడివికూడాను. అప్పటి నా అసహాయ స్థితిలో, యెవరు యేమన్నా, వాటిని సహిస్తూరాక తప్పలేదు. క్రమంగా నాలో చైతన్యం వచ్చింది. ఆత్మాభిమానం పెరిగింది. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో, నన్ను విమర్శిస్తుంటే, నిరసిస్తూ వుంటే, నాకు మాత్రం పౌరుషం రాదూ! ఇంక ఆ వాతావరణంలో వుండడానికి మనస్కరించలేదు. ఓ రోజు తెగించి, వూరు విడిచిపెట్టాను. అంచెలంచెలుగా ప్రయాణంచేసి, చివరికి కలకత్తా నగరం చేరుకున్నాను. ఆ మహానగరంలో అడుగు పెట్టాక, జీవితమ్మీద దృఢమైన విశ్వాసం యేర్పడింది. ఇన్నిలక్షలమంది జీవిస్తున్న యీ నగరంలో నాకు మాత్రం చోటు దొరక్కపోతుందా అన్న నిబ్బరం నన్ను వుత్తేజపర్చింది. ఆ నిబ్బరంతో, విశ్వాసంతో, వుద్యోగాన్వేషణ ప్రారంభించాను. కాని ఫలితం లేకపోయింది. అయినా, నిరుత్సాహపడలేదు. నాలో యేర్పడ్డ విశ్వాసం, నిబ్బరం, పిల్లగాలి పోలేదు. పైగా పట్టుదల పరాకాష్ఠనందుకుంది. ఆ పట్టుదలతో నిర్విరామంగా తిరుగుతున్న రోజుల్లో ఓ సంఘటన జరిగింది. ఆ సంఘటన నా జీవితంలో మరువలేనిది. ఆ సంఘటనే నా జీవితానికి రూపురేఖల్ని దిద్దింది..." అంటూ క్షణం ఆగి గొంతు సవరించుకున్నాడు విశ్వపతి.

సుబ్బరాజు, జానకి, యినుమడించిన ఆసక్తితో వినసాగారు. మళ్ళీ ప్రారంభించాడు, విశ్వపతి.

"ఆరోజు, నన్ను అదృష్టదేవత వరించిన రోజు అప్పుడే చీకటిపడింది. అయితేనేం- నియాన్ లైట్ల వెలుతురులో పరిసరాలన్నీ ప్రకాశవంతంగా వున్నయ్. క్రిక్కిరిసివున్నట్టు మనుషులు కనిపిస్తున్నారేగాని, యెవరి పనుల్లోవారు తిరుగుతున్నారు. ఆతరుణంలో ఓ నడివయస్కురాలు కెవ్వున అరిచింది. అందరి దృష్టితోపాటు, నా దృష్టి ఆమెమీద పడింది. ఆమె చెబుతోంది. తన చేతిలోని బేగ్‌ని యెవరో కాజేశారని. కాజేసిన వ్యక్తి పరుగు లంకించుకుంటూ పోయిన దిశ చూపెడుతోంది. పరిస్థితి అర్థ

మయ్యింది. నాలో ఉత్సాహం పురకలువేసింది. ఉపేక్షించకుండా, పరుగు లంకించాను... ఆ దొంగని తరిమాను. నా పరుగువేగాన్ని మించి పోలేకపోయాడు వాడు. ఎలాగైతేనేం పట్టుకున్నాను. అక్కడచేరిన వాళ్ళంతా నన్ను ఎంతగానో అభినందించారు. ఆ దొంగని పోలీసులకి అప్పచెప్పడం జరిగింది.

"ధన్యవాదాలు. మీరేగనక ఆ దొంగను పట్టుకోపోతే, నిష్కారణంగా రెండువేల రూపాయలు గంగలో కలసిపోయుండు." అంది. ఆ యిల్లాలు కృతజ్ఞతతో, ఇంగ్లీషులో. బేగ్‌నుంచి ఓ పదిరూపాయలనోటు తీసి నాకు అందివ్వబోయింది.

ఆ క్షణంలో నేను అవసరంలో వున్నమాట వాస్తవమే. అయినాసరే అభిమానం అడ్డువచ్చింది. అప్పట్లో ఆ పది రూపాయలే గనుక తీసుకుని వుంటే, అక్కడివారి దృష్టిలో దిగజారిపోవటమే గాకుండా, నేనే స్థితికి వచ్చేవాణ్ణి కాదేమో!

"అక్కర్లేదండీ!" ఇంగ్లీషులోనే చెప్పాను.

దాంతో నా గౌరవం ద్విగుణీకృతం చేసుకుంది.

"మీరు ఎక్కడ ఉద్యోగం చేస్తున్నారు?" అని ఆమెభర్త గామోసు, అడిగాడు. ఆయన్ని చూస్తేనే తెలిసిపోతుంది. ఒక అంతస్తులో వున్న వ్యక్తని. ప్రస్తుతానికి ఏ వుద్యోగమూ లేదని, అన్వేషణ సాగుతోందని చెప్పాను. అయన క్షణం ఆలోచించాడు.

"ఎంతవరకు చదువుకున్నారు."అని అడిగాడు. స్కూలుఫైనల్ పాసయ్యానని చెప్పాను.

'నాకు పర్సనల్ అసిస్టెంటుగా వుంటారా?' అని అడిగాడు. నాకింక కావల్సిందేమిటి? అడవోయిన తీర్థం యెదురైనట్టే అయ్యింది. 'నా హృదయం, సంతోషంతో, తృప్తితో, వుప్పొంగి పోయింది.' ఓ! అంతకంటేనా! తృప్తిగా, కృతజ్ఞతా భావంతో జవాబిచ్చాను... ఇలా దొరికింది మావయ్యా నాకు వుద్యోగం." అంటూ తన వుద్యోగ గాథను వర్ణించి చెప్పాడు విశ్వపతి.

"అయితే, జీతం యేమాత్రం దొరుకుతుందేవిటి?" సుబ్బరాజు ప్రశ్న.

"మూడొందల యాభై యిస్తారు. సంవత్సరానికి ఓసారి బోనస్‌గా రెండునెలల జీతం దొరుకుతుంది. ఇంకేం కావాలి మావయ్యా? ఇన్నేళ్ళ సర్వీసు పెట్టుకుని, నువ్వేమాత్రం సంపాదిస్తున్నావని? ఇంతవరకూ ఓ నాలుగు వేల వరకూ బ్యాంకులో నిలవ చేయగల్గాను. పదివేలకి ఓ ఇన్సూరెన్సు పాలసీ తీసుకున్నాను. భావి జీవితాన్ని ప్లానుప్రకారం గడపాలని నిశ్చయించుకున్నాను" మందహాసంతో అన్నాడు. ఆ మందహాసంలో ఒకింత గర్వం కూడావుంది.

"అదృష్టమంటే నీదేరా! ఎందుకూ కొరగాకుండా పోతావనుకున్న నీ జీవితం, ఒక్కసారి యిట్లా వెలుగులోకి వచ్చిందంటే, అదృష్టంగాక మరేమిటి? ఏమైతేనేం ... నువ్వు ప్రయోజకుడివయ్యావు...అదే సంతోషం" తృప్తిగా అన్నాడు సుబ్బరాజు.

విశ్వపతి నిండుగా నవ్వేడు. "అది నిజం మావయ్యా! అదృష్టంకాకపోతే, యీ స్థితికి నేను వస్తానని, ఎప్పుడైనా వూహించావా యేమీ!"

"కాదామరి! సరే తరువాత తీరిగ్గా కూచుని మాట్లాడుకుందాం. వెళ్ళి స్నానం చెయ్యి. జానకీ! స్నానానికి యేర్పాటు చేసి, వాడికోసం యేదన్నా టిఫిను చెయ్యి." అన్నాడు. సుబ్బరాజు.

"లే విశ్వపతీ!" అంటూ లోపలికి నడిచింది జానకి.

విశ్వపతి ఏర్‌బాగ్ భుజాన తగిలించుకుని అక్కణ్ణించి లోపలికి దారి తీశాడు.

సుబ్బరాజు, యేమేమో ఆలోచిస్తూ వుండి పోయాడు.

* * *

సుబ్బరాజుకి విశ్వపతి గురించిన వింత ఆలోచనలు ఒకటి రెండుసార్లు తలెత్తినయ్. వాడు యింత ప్రయోజకుడైనందుకు తనకే గనక పెళ్ళీడు కూతురు వుండివుంటే, మరే ఆలోచన లేకుండా వాడికి ముడికట్టేవాడే. ఆ అవకాశం లేకపోయినందుకు లోలోన కాస్తంత బాధపడ్డాడు కూడాను. ఒకప్పుడు చీదరించుకున్న సుబ్బరాజే, యిప్పుడు ప్రగాఢమైన అనురాగాభిమానాల్ని ప్రకటిస్తున్నాడంటే, విశ్వపతిపట్ల అతనికి యేర్పడ్డ విశ్వాసం, నమ్మకం, యిట్టే గ్రహించవచ్చు. ముఖ్యంగా విశ్వపతి సాధించిన అంతస్తు, అతణ్ణి ముగ్ధుణ్ణి చేసింది. విశ్వపతి గురించి సగర్వంగా చెప్పుకుంటూ వుండేవాడు స్నేహితులతో.

* * *

తెలతెలవారుతోంది,జానకి నిద్ర లేచివేళ్ళొంది. లేస్తూనే మంగళ సూత్రం కళ్ళకద్దుకుని, వెంకటేశ్వరస్వామి ఫొటో దగ్గరికిపోయి నమస్కరించింది. ఇది ఆమెకి దినచర్యగా అలవడింది. అదే క్షణంలో ప్రక్కనేవున్న కర్ర బీరువా తెరువబడి వుండటంచూసి, నివ్వెరపోయింది. బహుశా, రాత్రి తాళం వెయ్యడం మర్చిపోయి వుండొచ్చునని సమాధానపడి, తాళంవేసి, అక్కడేవున్న మేకుకి తగిలించి, మామూలుగా యింటి పనుల్లో నిమగ్నమయ్యింది.

మరికాస్సేపటికి, సుబ్బరాజు లేచాడు. టైము చూద్దంకోసం, టేబిలుమీదున్న చేతి వాచీకోసం వెళ్లాడు. అక్కడ అదిలేకపోవడంతో యేమయ్యిందని భార్యను కేకవేశాడు. జానకి ఆత్రంగా వచ్చింది.

"నా చేతివాచీ యిక్కడే పెట్టినట్టు గుర్తు జానకీ! ఏమయ్యింది నువ్వు తీశావా." అన్నాడు.


"లేదండీ." అంటూ తనూ వెదకడం ప్రారంభించింది. అక్కడే పుస్తకాలూ అవీ తీసింది. ఆమెకి మడత పెట్టిన ఓ వుత్తరం దొరికింది. ఏవిటోనని విప్పింది. ఎర్రసిరాతో రాసిన వుత్తరమది. "ఈ వుత్తరం యేవిటండీ" అందించింది భర్తకి.

సుబ్బరాజు ఆతృతతో, ఆసక్తితో, ఆ వుత్తరాన్ని తీసుకుని, క్రింద సంతకం చూశాడు. 'విశ్వపతి' అని వుండటం చూసి, మరింత ఆశ్చర్యపోయి ప్రక్క గదిలోకి తొంగిచూశాడు. విశ్వపతి పరున్న మంచం ఖాళీగా వుంది. అతని ఆలోచనలు పరిపరి విధాల పోయినయ్. హృదయ స్పందన అధికమయ్యింది. ఉత్తరం చదవడం ప్రారంభించాడు:

'మావయ్యకి,

నమస్కారములు.

ఎప్పుడైనా మళ్ళీమనం కలుసుకోవడం తట




ఏజెంట్లు : స్టాండర్డ్ మిల్ స్టోర్స్, 94, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1. ఫోన్ : 29638

విజయ గ్రైండర్స్, 25, అక్బర్‌సాహిబ్ స్ట్రీట్, ట్రిప్లికేన్, మద్రాసు-5.

స్తించితే. అప్పుడు నన్ను నమ్మవు. నమ్మలేవు. అయితే ఒక్కటి మాత్రం ఖాయం. ప్రస్తుత ప్రపంచంలో రాణించటానికి, ఆడంబరానికి యెంత విలువుందో, మీలాంటివారు మనిషిఅంతస్తుకి యెంతటి విలువిస్తున్నారో తెలుసుకోడానికి. యిప్పటి నా విషయం సాక్ష్యంగా నిలుస్తుంది. ఒకప్పుడు మీరంతరూ నన్ను అసహ్యించుకునేవారు. నన్నో పురుగుని చూసినట్టుగ చూసేవారు. అప్పట్లో నేను నిజంగా చెడ్డవాణ్ణి కాదు. నన్ను మీనుంచి దూరం చేసుకోడానికి, యేవేవో అపనమ్మకాల్ని ధృవపర్చుకుని, అభాండాలు వేసి. మీ అందరి మధ్య నాకు స్థానం లేనట్టుగ చేశారు ముఖ్యంగా నువ్వుమరీను. ఆ రోజుల్లో నాలో మొండికెత్తి, యిప్పుడు కాయలు కాస్తున్న కసి, నన్నిలా మార్చిందంటె. ఆశ్చర్యం లేదేమో. నే నిప్పుడు నిజంగా చెడ్డవాణ్ణి. నాలో సమస్త దుర్గుణాలూ చోటుచేసుకున్నాయి. అయితే నా వేషభాషలు, అంతస్తు చూసి, భ్రమించి నేను చెప్పిన ప్రతీ అక్షరాన్నీ కటిక సత్యంగా భావించి, నన్ను నమ్మావు. నాపట్ల యెనలేని అభిమానాన్ని ప్రకటించావు. నాపట్ల నీకు కలిగిన నమ్మకాన్ని దుర్వినియోగం చేసుకోదల్చలేదు. నాశక్తి సామర్థ్యాల్ని చవిచూపించాలన్న బుద్ధి పుట్టిందిగాబట్టి. బీరువాలోని కొద్దిపాటి రొఖ్ఖాన్ని, నీ చేతివాచీని మాత్రమే కాజేసి తీసుకుపోతున్నాను. మిమ్మల్ని యింకా అధిక నష్టానికి గురిచెయ్యడం యిష్టంలేక పోయింది. ఎంతయినా మామయ్యవుకదా! చిన్నవాణ్ణయినా, అనుభవపూర్వకంగా నేను నీ కిచ్చే సలహా ఒక్కటే: మనిషి వేషభాషలతోగాని, మాటలతోగాని, వారి అంతస్తుని అంచనా వెయ్యకు. అంతస్తుని దృష్టిలో పెట్టుకుని, మనిషి మంచితనాన్ని కొలవకు. ఇంతకుమించి నేను చెప్పగల్గిందేమీ లేదు. నేనిలా తయారయ్యానని నువ్వు బాధపడతావనుకోను. ఎందుకంటే నా గురించి నీ కెప్పుడూ సదభిప్రాయంలేదు. ఏది ఏమైనా, భవిష్యత్తులో ఫలితాలు యెట్లావున్నా, యిప్పటిమాత్రం హాయిగా జీవిస్తున్నాను. పోలీసులకి రిపోర్టు చేసుకోవని నమ్ముతున్నాను. అత్తయ్యకు మాత్రం నా క్షమార్పణ చెప్పు ... ఇంకేం రాయాలి.

మీ విశ్వపతి.

సుబ్బరాజు మొహం క్రోధంతో యెర్రబారింది. జానకి బరువుగా నిట్టూర్చింది.

"వెధవ! బాగా మోసగించాడు. వాడు చెప్పిన కథంతా నిజమనే నమ్మేశాను." పళ్ళుకొరుకుతూ అన్నాడు సుబ్బరాజు.

"పోనిద్దురూ. పోయిందేమంత అధికంగాదు. అందుకు సంతోషించండి. మనం పోగొట్టుకున్న దానికంటే విశ్వపతి అందించిన సలహా విలువైనదేమోననిపిస్తోంది" అంది జానకి.

"నిజమే అనుకో! అయినా, వాడింత చెడ్డవాడుగా తయారవుతాడని యెప్పుడూ అనుకోలేదు" కోపం తగ్గింది.

"విధిరాత యెవ్వరూ తప్పించలేరండీ."

"అంతేలే! ఇంతకీ, యెవర్ని నమ్మాలో. యెవర్ని నమ్మకూడదో అయోమయంగా వుంది రోజుల్లో."


"ఇక అందర్నీ మీరు అనుమానిస్తారుగామోసు చచ్చాం..." నవ్వుతూ అంది జానకి.

"కాదనుకో, అయినా. జాగ్రత్తగా వుండాలి. రోజులేం బాగాలేవు" అంటూ అక్కణ్ణించి పెరట్లోకి దారితీశాడు. చేతిలోని వుత్తరాన్ని ముక్కముక్కలుగా చించి.

జానకి బరువుగా ఓ నిశ్వాసం వదిలి అక్కణ్ణించి కదిలింది వంటగదికేసి.

★

దీపావళి శుభాకాంక్షలతో




# మొక్కల జ్ఞాపకశక్తి

మొక్కలకుకూడా దీర్ఘకాలిక జ్ఞాపకశక్తి వుందని చాలకాలంగా శాస్త్రజ్ఞులకు తెలుసు. పరిణామంలో ప్రాణులు ప్రధాన కార్యకలాపాలతో ప్రత్యక్ష సంబంధం కలిగివుండే ప్రభావాలను గురించిన జ్ఞాపకాలను నిలుపుకునే విధానానికీ, దీనికీ సంబంధంవుంది.

అయితే మొక్కలకు దీర్ఘకాలిక జ్ఞాపకశక్తేగాక, స్వల్పకాల జ్ఞాపకశక్తికూడా వుంటుంది. ఈ విషయాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు ఇటీవల రుజువుచేశారు. చిక్కుడు, దోస, బంగాళాదుంప, గోధుమ మొదలైన చాలా మొక్కలమీద ప్రయోగాలు జరిపారు. సమాచారాన్ని తెలిపే సంకేతాలుగా గ్జినాన్ – హైడ్రోజన్ ట్యూబ్ వెలిగక్కే కాంతిచ్ఛటలనుఉపయోగించారు. మనిషి మెదడుయొక్క విద్యుత్ ఛటలను నమోదు చేసేందుకు సాధారణంగా ఉపయోగించేఎలెక్ట్రో ఎన్సెఫలోగ్రాఫ్, పోలిగ్రాఫ్ లాంటి పరికరాలు ఆ మొక్కలకు అమర్చబడ్డాయి.

ఈ ప్రయోగాల ఫలితాలు తెలిపేది ఏమిటంటే, దాదాపు అన్ని మొక్కలూకూడ కాంతిచ్ఛటల లయతాళాలను తెలుసుకుంటాయి. ఉదాహరణకు పసుపుపూలు పూసే 'క్రోప్ఫుట్' అనేమొక్క—దానిమీదికి ప్రసరింపబడే కాంతిచ్ఛట ఆపివేయబడిన 18 గంటల వరకూ వాటిని జ్ఞాపకం వుంచుకుంది. ఇది దాని స్వల్పకాల జ్ఞాపకశక్తిని రుజువుచేస్తుంది.

ఈ ప్రయోగాల ఫలితాలనుబట్టి శాస్త్రజ్ఞులు కొన్ని ముఖ్యమైన నిర్ణయాలకు రాగలిగారు. అదేమిటంటే ఇతరప్రాణుల లాగానే మొక్కలుకూడ ఉపయోగకరమైన సమాచారాన్ని జ్ఞాపకం పెట్టుకోగలడమే గాక,నిరంతరం మారుతూవుండే తమ పరిసరాలలో తమకు అవసరమైన సమాచారాన్ని తెలుసుకుంటూ వుంటాయికూడ.